క్లుప్తంగా

శిథిలావస్థ..



సన్‌సైడ్ పెచ్చులూడిన దృశ్యం

సారవకోట: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనం పైకప్పు పెచ్చులూడి పోవడంతోపాటు ఎక్కడికక్కడే పగుళ్లు వచ్చాయి. కార్యాలయానికి పనులపై వచ్చేవారు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడున్న సిబ్బందికి మరుగుదొడ్లు సైతం లేక పోవడంతో అవస్థలు పడుతున్నారు. మహిళా ఉద్యోగులు మరింత ఇబ్బంది పడుతున్నారు.

జల్ జీవన్ పనులు పూర్తయ్యేదెప్పుడు?



వైస్ ఎంపీపీ రామారావు

సారవకోట: మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న జల్ జీవన్ మిషన్ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. గత రెండు సర్వసభ్య సమావేశాల్లో దీనిపై ప్రశ్నించానన్నారు. మూడో సర్వసభ్య సమావేశం శనివారం జరగనుందన్నారు. ఇప్పటికీ జల్ జీవన్ మిషన్ పథకం పనులు పూర్తికాలేదని ఆరోపించారు. వేసవిలో మండల కేంద్రంలో తాగునీటి సమస్య అధికంగా ఉంటుందని, ఈ పథకం పూర్తికాక పోవడంతో ఈ వేసవిలో సైతం ఇబ్బందికర పరిస్థితులు గ్రామస్తులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. గత వైఎస్సార్ ప్రభుత్వంలో ట్యాంక్ నిర్మాణం చేపట్టామని, కొన్ని వీధులకు పైపులు కూడా వేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో జల్ జీవన్ మిషన్ పథకం పూర్తి చేయాలని కోరారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న వరుదు వంశీకృష్ణ

సారవకోట: క్రీడలతో శారీరక దారుఢ్యం కలుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ సూచించారు. సారవకోట మండల కేంద్రంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌కు జిల్లా నుంచి 20 జట్టు పాల్గొన్నాయి. తొలి మ్యాచ్‌లో పాతపట్నం, టెక్కలి తలపడినట్లు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్‌లు కోరుకొండ శంకరబాబు, బాడాన కృష్ణారావు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోన వెంకటేష్, వరుదు ముకుందరావు, ఎస్.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో వైద్యులు



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ బాలమురళీకృష్ణ

జలుమూరు: శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు వైద్య శిబిరాలు, 108, 104 వాహనాలు అందుబాటులో ఉంచనున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.వి.బాలమురళీకృష్ణ అన్నారు. బుధవారం వైద్య శిబిరాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓపీ పరిశీలించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మధుకేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తాడేల శ్రీకాంత్, మెడికల్ అధికారి పూజారి సుజాత, డిప్యూటీ పారామెడికల్ అధికారి వాన సురేష్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలుకు అనుమతి



ఏఓ సునీత

నరసన్నపేట: మండలంలోని రైతుల నుంచి మరో 600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతి వచ్చిందని వ్యవసాయాధికారి కె.సునీత బుధవారం తెలిపారు. ఇప్పటికే ధాన్యాన్నివిక్రయించేందుకు సిద్ధం చేసిన రైతుల వివరాలు పంపడం జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు అంగీకరించారన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులు సహకరించాలన్నారు.

లుకలాంలో చక్రతీర్థ స్నానాలు రేపు

నరసన్నపేట: మండలం లుకలాం గ్రామ సమీపంలోని వంశధార నదీ తీరంలో ఉమాకామేశ్వరస్వామి చక్రతీర్థ స్నానాలు శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు లుకలాం సర్పంచ్ తవిటినాయుడు, వైస్ ఎంపీపీ చింతల సత్యవతి బుధవారం తెలిపారు. కన్నేపల్లి వంశస్తుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అన్నసంతర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు.

ఓం నమో శివ రుద్రాయ



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివనామ స్మరణ మార్మోగింది. బుధవారం వేకువ జామునుంచే ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. శివునికి ప్రత్యేక, రుద్రాభిషేకాలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పలు ఆలయాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భక్తులకు మజ్జిగ, వాటర్, పులిహోర ప్యాకెట్లు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



హిరమండలం: దుర్బలాపురంలో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు



ఎల్.ఎన్.పేట: శ్యామలాపురం శివాలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



సరుబుజ్జిలి: పురుషోత్తపురం ఉమాకామేశ్వరస్వామి ఆలయంలో క్షీరాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



నరసన్నపేట: భ్రమరాంబికా ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస: పట్టణంలోని శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు



నరసన్నపేట: చొక్కలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు



సరుబుజ్జిలి: పెద్దపాలెం భ్రమరాంబికామల్లికార్జున ఆలయంలో పంచామృతాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



హిరమండలం: హిరమండలం శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు



మెళియాపుట్టి: చాపర శివాయం వద్ద బారులు తీరిన భక్తులు



పొందూరు: కృష్ణాపురంలోని శివాలయంలో పూజలందుకుంటున్న స్ఫటిక శివలింగం



పొందూరు: కృష్ణాపురంలో పూజలను తిలకిస్తున్న భక్తులు



పొందూరు రూరల్: బాణాం పరిధిలోని మూడు మర్రి చెట్ల వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బూర్జ: ఉమాచండీశ్వర ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు



పాతపట్నం: కొండపై ఉన్న జోగీశ్వరాలయం వద్ద బారులు తీరిన భక్తుల



పాతపట్నం: నీలకంఠేశ్వరుని దర్శనం కోసం కొండపైకి ఎక్కుతున్న భక్తులు



ఆమదాలవలస రూరల్: బెలమాం శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కొత్తూరు: కూర్మదాసుపురం శివాలయంలో శివపార్వతుల కల్యాణం

శివోహం..



మధుకేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న ధర్మాన కృష్ణదాస్, నాయకులు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో శివరాత్రి సందర్భంగా శివనామస్మరణ మార్మోగింది. బుధవారం వేకువ జాము మూడు గంటలకు ఆలయ శాశ్వత ధర్మకర్త, పర్లాఖిమిడి మహారాణి కల్యాణి గజపతివర్మ పేరిట స్వామివారికి ప్రత్యేక, ఏకవార అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తుల రద్దీ కొనసాగింది.

సేవా కార్యక్రమాలు..

నగిరికటకాం, కొమనాపల్లి సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు పైడిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో భక్తులకు వాటర్ ప్యాకెట్లు అందించారు. ఓంద్రుజ్వాల, బుడితి, అమ్చుతాపురం, లింగంన్నాయడుపేట గ్రామాల సాయి భక్తులు, మిల్లర్స్ ప్రతినిధులు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

స్వామి సేవలో ప్రముఖులు..

స్వామివారిని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, దేవదాయ శాఖ అస్టింట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, పలాస ఆర్డీఓ, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో నోడల్ అధికారి ఎం.లావణ్య, తహసీల్దార్ జెన్ని రామారావు, ఎంపీడీఓ అప్పల నాయుడు, సర్పంచ్ టి.సతీష్ కుమార్, ఎంపీటీసీ సభ్యుడు కె.హరిప్రసాద్, ఆలయ ఈఓ ప్రభాకరరావు, అర్చకులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి



శ్రీముఖలింగంలో దేవతా విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు



ఆలయ ఆవరణలో ఉన్న భక్తులు

నిఘా నీడలో ఎమ్మెల్సీ పోలింగ్

పాతపట్నం నియోజకవర్గంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు ఇలా

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
కొత్తూరు	86	17	103
పాతపట్నం	201	69	270
మెళియాపుట్టి	77	22	99
ఎల్.ఎన్.పేట	20	07	27
హిరమండలం	50	20	70

నరసన్నపేట నియోజకవర్గంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు ఇలా..

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
నరసన్నపేట	136	64	200
పోలాకి	63	30	93
జలుమూరు	74	28	102
సారవకోట	50	16	66

- ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- సాయంత్రానికే కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది

ఎల్.ఎన్.పేట/నరసన్నపేట/ఆమదాలవలస: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 27న ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ ఎన్నికలు నిఘా నీడలో జరగనున్నాయి. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మైక్రో అబ్జర్వర్లు కూడా వచ్చారు. పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి, ఎల్.ఎన్.పేట మండలాల్లో ఒక్కొక్క పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. నరసన్నపేట నియోజకవర్గంలో నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావుతో పాలు నలుగురు ఎస్ఐలు, 40 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటారు. బుధవారం సాయంత్రానికే పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఏఆర్వో, నరసన్నపేట తహసీల్దార్ సత్యనారాయణ పరిశీలించారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం అవుతుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు తమ గుర్తింపు కార్డులను తీసుకునిరాలన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలోని ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండలాల్లో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి బుధవారం సాయంత్రం పోలింగ్ సిబ్బంది, పోలీసులు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఆమదాలవలస తహసీల్దార్ పరిశీలించారు.



నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ఆమదాలవలస నియోజకవర్గంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు ఇలా..

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
ఆమదాలవలస	227	102	329
సరుబుజ్జిలి	45	12	57
బూర్జ	41	13	54
పొందూరు	15	49	199



పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది



ఆమదాలవలస: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

ఏర్పాట్లు పూర్తి చేశాం



నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశాం. సిబ్బంది అందరూ వచ్చారు. వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాం. నిబంధనల మేరకు ఓటర్లు వచ్చి ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలి.

– ఏఆర్వో, సత్యనారాయణ, నరసన్నపేట

శ్రీముఖలింగేశ్వరుని సేవలో కలెక్టర్



ఆలయ ఆవరణలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దంపతులు

జలుమూరు: శ్రీముఖలింగంలో వెలిసిన మధుకేశ్వరుడిని శివరాత్రి సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దంపతులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. దర్శనాలు ఆలస్యంగా అవుతున్నాయని భక్తులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో త్వరితగతిన దర్శనాలు చేయించాలని అర్చకులకు సూచించారు. శుక్రవారం స్వామివారి చక్రతీర్థ సాన్నాలకు ఒడిశా నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నదిలో నాలుగు అంచెల బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ ఏడాది ప్రసాదాల పంపిణీ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు.

ఐదు కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు

నరసన్నపేట: మండలంలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు ఐదు కేంద్రాలను మంజూరు చేశారు. 2022 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. సంపత్ సాయిలో 470 మంది, జ్ఞానజ్యోతిలో 470, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 360, శాంతాలో 325, పద్మావతిలో 397 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మార్చి ఒకటో తేదీ నుంచి పరీక్షలు జరగనున్నాయి. నరసన్నపేటలోని అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

ప్రయాణ పాట్లు



ఈ చిత్రం సరుబుజ్జిలి గ్యాస్ గోదాం వద్ద రహదారి దుస్థితి. అలికాం–బత్తిలి ఆర్ అండ్‌బీ రహదారిలో మరమ్మతు పనులు చేయకపోవడం వలన ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఆమదాలవలస నుంచి సరుబుజ్జిలి మండలం సమీపంలోని మర్రిపాడు వరకు రహదారిలో గోతులు పూడ్చారు. అక్కడ నుంచి అమ్ముతలింగానగరం వరకు సుమారు 2 కిలో మీటర్ల రహదారి మరమ్మతులు చేయలేదు. దీనివలన రహదారిపై రాళ్లు, ధూళి భారీగా తేలి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు పూర్తిచేయాలని కోరుతున్నారు.

– సరుబుజ్జిలి